వేములవాడ: పట్టణంలో బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్‌కు మద్దతుగా ఓటు వేయాలని కోరుతున్న నాయకులు

బోయినపల్లి: కోరెంలో బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న నాయకులు

సిరిసిల్ల రూరల్: బద్దెనపల్లిలో పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారం చేస్తున్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, నాయకులు

చివరిరోజు ప్రచార హోరు

● ఇంటింటా బీఆర్ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం ● కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌కు భారీ మెజార్టీ అందించాలని పిలుపు

లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా చివరిరోజు శనివారం బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం హోరెత్తింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు గడపగడపకూ వెళ్లి కరీంనగర్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా ఓట్లు అభ్యర్థించారు. కారు గుర్తుకే ఓటేసి భారీ మెజార్టీ అందించాలని కోరారు. గతంలో ఎంపీగా వినోద్‌కుమార్ అందించిన సేవలు, చేసిన ప్రగతిని వివరించారు. ఉద్యమకారుడు, విద్యావేత్త అయిన వినోద్‌కుమార్‌కే మరోసారి పట్టంకట్టాలని పిలుపునిచ్చారు.



సిరిసిల్ల రూరల్: తంగళ్లపల్లిలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ మానస, నాయకులు

వేములవాడ, మే 11: కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని పట్టణంలోని పలు వార్డుల్లో నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. మన సమస్యలను పార్లమెంట్‌లో వినిపించి పరిష్కారానికి కృషి చేసే నాయకుడు వినోద్‌కుమార్‌కు మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఇక్కడ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, జోగిని శంకర్, సిరిగిరి రాంచందర్, గోలి మహేశ్, నాయకులు రామతీర్థపు రాజు, కందుల క్రాంతికుమార్, మాదాడి గజానందరావు, గన్నమనేని రామారావు, కుమ్మరి శ్రీనివాస్, వెంగళ శ్రీకాంత్‌గౌడ్, కొండ కనకయ్య, కొండ నర్సయ్య, సత్యనారాయణరెడ్డి, కమలాకర్‌రెడ్డి, దేవరాజు, రాధాకిషన్‌రావు, ప్రేమ్‌చారి, మహేందర్‌యాదవ్, శ్రీనివాస్ ఉన్నారు.

రుద్రంగి, మే 11: మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా తిరుగుతూ వినోద్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ప్రధాన వీధుల గుండా బైక్ ర్యాలీ తీశారు. ఇక్కడ ఎంపీపీ గంగం స్వరూపారాణి, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు దయ్యాల కమలాకర్, నాయకులు గంగం మహేశ్, మంచె రాజేశం, కంటె రెడ్డి, మాడిశెట్టి ఆనందం, చెప్యాల గణేశ్, జమీలాబేగం, తలారి నర్సయ్య, దుబ్బ రవి, కర్ణవత్తుల దేవేందర్, బాబా, ఉప్పులూటి గణేశ్, గొళ్లెం నర్సింగ్, బోయిని చంద్రయ్య, కాదాసు లక్ష్మణ్, దయ్యాల నారాయణ, మరిగడ్డ సతీశ్, గెంటె ప్రశాంత్, కొడగంటి శ్యామ్, పెద్దులు, గంగాధర్, మల్లేశం, అజయ్, గంగారెడ్డి, నరేశ్, మోహన్, సుమన్, మనీదీప్ ఉన్నారు.

ముస్తాబాద్, మే 11: అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు బోయినపల్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా ఓట్లు అభ్యర్థించారు. ఇక్కడ ఎంపీపీ జనగామ శరత్‌రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కల్వకుంట్ల గోపాల్‌రావు, మండల అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అక్కరాజు శ్రీనివాస్, నాయకులు ఏనుగు విజయరామారావు, కొమ్ము బాలయ్య, చీటి వెంకటనర్సింగరావు, సర్వర్‌పాషా, నర్సింహారెడ్డి, బత్తుల అంజయ్య, యాదిమల్లేశ్‌యాదవ్, గాడిచెర్ల దేవయ్య, దమ్మ రవీందర్‌రెడ్డి, అన్వర్, మల్లేశ్ యాదవ్, లక్ష్మణ్, ఎల్లం ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట, మే 11: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు వినోద్‌కుమార్‌కు మద్దతుగా ఓట్లు అభ్యర్థించారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ఇంటింటాప్రచారం చేశారు. ఇక్కడ జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, ఎంపీపీ పిల్లి రేణుక, సెస్ డైరెక్టర్ వర్స కృష్ణహరి, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.

బోయినపల్లి, మే 11: కరీంనగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ అత్తగారి ఊరు కోరెంలో ప్రజలందరూ సమష్టిగా కారు గుర్తుకే ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. పార్లమెంట్‌లో మాట్లాడే సత్తా ఉన్న నాయకుడు వినోద్‌కుమార్‌ను ఆశీర్వదించాలని ఇంటింటా ప్రచారం చేశారు. ఇక్కడ మాజీ ఎమ్మెల్సీ చెన్నాడి సుధాకర్‌రావు, కోరెం పీఏసీఎస్ చైర్మన్ తీపిరెడ్డి కిషన్‌రెడ్డి, నాయకులు చెన్నాడి అమిత్‌కుమార్, జంపుక ఆనంద్, కొమ్ముల ఆనందరెడ్డి, డబ్బు సృజన్ రెడ్డి, స్వామిరెడ్డి, శ్రీనివాస్, శివ ఉన్నారు.

గంభీరావుపేట, మే 11: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్‌కు మద్దతుగా శనివారం ప్రజాప్రతినిధులు, నేతలు ఇంటింటా ప్రచారం చేస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఇక్కడ నాయకులు గడ్డమీది శ్రీకాంత్‌రెడ్డి, చేరాల వెంకటస్వామిగౌడ్, లింబయ్యగారి శ్రీనివాస్ రెడ్డి, రాగిశెట్టి నారాయణ, సత్తవ్వ, శీల రమేశ్, శ్రీధర్, దన్నపు నారాయణ ఉన్నారు.

వేములవాడ రూరల్, మే11: పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. వినోద్‌కుమార్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గొస్కుల రవి విజ్ఞప్తి చేశారు. ఇక్కడ ఏంపీపీ మాజీ చైర్మన్ గడ్డం హన్మాండ్లు, ఏశ తిరుపతి, వేణు, శ్రీనివాస్, మహేశ్ ఉన్నారు.

ఇల్లంతకుంట, మే 11: మండల కేంద్రంతోపాటు పెద్దలింగాపూర్, పొత్తూరు, తిప్పాపూర్, కేశన్నపల్లి గ్రామాల్లో ఈజీఎస్ కూలీల వద్దకు వెళ్లి బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. కారు గుర్తుకే ఓటేసి వినోద్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. ఇక్కడ ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య, నాయకులు సిద్ధం శ్రీనివాస్, పత్నం శ్రీనివాస్, రమేశ్, బాబు, రమేశ్, కిషన్‌రెడ్డి, మీసరగండ్ల అనిల్, బాబు, శ్రీనివాస్, భాగయ్య, సాదుల్, రఘు ఉన్నారు.

కోనరావుపేట, మే 11: ఎంపీగా వినోద్‌కుమార్‌ను గెలిపించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దేవయ్య కొండాపూర్‌తోపాటు పలు తండాల్లో ఇంటింటా ప్రచారం చేశారు. ఇక్కడ నేతలు రవీందర్‌గౌడ్, ప్రభాకర్‌రెడ్డి, దేవయ్య, శంకర్, తదితరులు ఉన్నారు.

వినోద్‌కుమార్‌ను ఆశీర్వదించండి: చిక్కాల

సిరిసిల్ల రూరల్, మే 11: కరీంనగర్ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను పెద్ద మనసుతో ఆశీర్వదించాలని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు పిలుపునిచ్చారు. గురువారం తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల, నేరెళ్ల, బద్దెనపల్లి గ్రామాల్లో పార్టీ నేతలతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ రోడ్ షో విజయవంతం చేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మండల కేంద్రంలో ఎంపీపీ పడిగెల మానస, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, పట్టణాధ్యక్షుడు బండి జగన్ ఇంటింటా ప్రచారం చేశారు. ఇక్కడ సింగిల్‌విండో చైర్మన్లు బండి దేవదాస్‌గౌడ్, కోడూరి భాస్కర్ గౌడ్, వైస్ ఎంపీపీ అంజయ్య, ఎంపీటీసీలఫోరం అధ్యక్షుడు వెంకట్రావు, నేతలు కోడి అంతయ్య, అంకారపు రవీందర్, అంకారపు అనిత, పడిగెల రాజు, ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, మాట్ల మధు, వేణుగోపాల్‌రావు, ఉమ్మారెడ్డి సత్యనారాయణరెడ్డి, మీరాల భాస్కర్ యాదవ్, రాంరెడ్డి, బియ్యాల కొండల్‌రావు, జవహర్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, ప్రభాకర్, నరేశ్, మహేశ్, శ్రీకాంత్‌రెడ్డి, శ్యాగ యాదగిరి, గుండు ప్రేమ్, అనిల్‌గౌడ్, రామాగౌడ్, కిషన్, దుర్గాప్రసాద్, తదితరులు ఉన్నారు. అలాగే సిరిసిల్ల మున్సిపల్ విలీన గ్రామాల్లో కౌన్సిలర్లు లింగంపల్లి సత్యనారాయణ, పాతూరి రాజిరెడ్డి, ఒగ్గు ఉమ, రాజేశం, బుర్ర లక్ష్మి, బుర్ర మల్లికార్జున్, పోచవేని సత్య, పోచవేని ఎల్లయ్య, పీఏసీఎస్ చైర్మన్ జీల కిషన్‌యాదవ్, ఎరవెల్లి వెంకటరమణారావు, బాలరాజుగౌడ్ ఉన్నారు.

కోనరావుపేట: కొండాపూర్‌లో ఓటు అభ్యర్థిస్తున్న దేవయ్య, నేతలు

ముస్తాబాద్: వినోద్‌కుమార్‌కు మద్దతుగా బైక్ ర్యాలీ తీస్తున్న నాయకులు

గంభీరావుపేట: మండల కేంద్రంలో ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు

కాంగ్రెస్, బీజేపీకి గుణపాఠం చెప్పండి

● వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి ● జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

తెలంగాణ భవన్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

సిరిసిల్ల టౌన్, మే 11: ప్రజల నుంచి బీఆర్ఎస్ పార్టీకి వస్తున్న ఆదరణతో రహస్య కూటమి ఏర్పాటు చేసుకున్న బీజేపీ, కాంగ్రెస్, పార్టీకి సరైన గుణపాఠం చెప్పాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిరిసిల్లలో చేపట్టిన కేసీఆర్ రోడ్‌షోతో వినోద్‌కుమార్ గెలుపు ఖాయమైందని పేర్కొన్నారు. అభివృద్ధే ధ్యేయంగా పని చేసిన వినోద్‌కుమార్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంతో కొట్లాడి అనేక నిధులు సాధించారని తెలిపారు. ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకురాని వ్యక్తి బండి సంజయ్ అని విమర్శించారు. రాముడి పేరు చెప్పుకుని ఓట్లు అడగుతున్నారన్నారు. ప్రజలంతా అభివృద్ధి చేసే నాయకుడి వైపే ఉంటారని గుర్తుంచుకోవాలన్నారు. అమలు కాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు రెండూ ఒక్కటేనన్నారు. కాంగ్రెస్ నాయకులు బీజేపీ కోసం ప్రచారం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి మాట్లాడుతూ, సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ మూత పడే పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. ఆకలి చావులు ఆగాలంటే ప్రభుత్వం వెంటనే ఉపాధి చూపించాలని డిమాండ్ చేశారు. కారు గుర్తుకు ఓటేస్తే వినోద్‌కుమార్ నాయకత్వంలో అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. ఇక్కడ సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, నాయకులు గుండ్లపల్లి పూర్ణచందర్, మ్యాన రవి, కుంబాల మల్లారెడ్డి, ఒజ్జల అగ్గిరాములు, తదితరులు పాల్గొన్నారు.

గులాబీ జెండా ఎగురవేయాలి

మాట్లాడుతున్న నాఫ్స్ కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు

● పదేండ్ల కేసీఆర్ పాలన.. ఐదు నెలల కాంగ్రెస్ పాలనను చూసి ఓటేయాలి
● నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు

గంభీరావుపేట, మే 11: బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి సీఎం హయాంలో పదేండ్ల పాలన.. అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ఐదు నెలల పాలనను చూసి ఓటేయాలని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శనివారం బీఆర్ఎస్ నాయకులతో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొండూరి మాట్లాడారు. కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని, రాష్ట్రం సాధించుకున్న తర్వాత పదేళ్లలో దేశంలో ఆదర్శంగా అభివృద్ధి చేశారన్నారు. పదేండ్ల కేసీఆర్ పాలన, ఐదు నెలల కాంగ్రెస్ పాలనను చూసి ప్రజలు ఓటేయాలన్నారు. పదేండ్లలో బీజేపీ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ఒక్కొక్కరికీ ఖాతాలో రూ.15లక్షల జమ చేయలేదని, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేదని, నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెంచి పేదల జేబులను ఖాళీ చేసిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్ గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు పెద్దవేని వెంకటియాదవ్, నాయకులు రాజు, ఎగదండి స్వామి, చిట్టంపల్లి రాజు, కరువారి శంకర్, రాజిరెడ్డి, మహేందర్ పాల్గొన్నారు.

వినోద్‌కుమార్‌ను గెలిపించుకుందాం

● అభివృద్ధికి బాటలు వేసుకుందాం ● జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, నాయకులు

ఇల్లంతకుంట, మే11: కరీంనగర్ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకొని.. ఈ ప్రాంత అభివృద్ధికి బాటలు వేసుకుందామని జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం సిద్దిపేట నుంచి ఇల్లంతకుంట వరకు ₹82 కోట్లతో నాలుగు లైన్ల రోడ్డు మంజూరు చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుని నల్గొండ జిల్లాకు ఈ నిధులను మళ్లించిందని ఆరోపించారు. ఈ నిధులను మళ్లిస్తే ఎమ్మెల్యే సత్యనారాయణ ఏం చేస్తున్నారని ప్రశ్ంచారు. ఆరు గ్యారెంటీ హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైందని మండిపడ్డారు. ఎంపీగా వినోద్ కుమార్‌ను గెలిపిస్తే పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతుక అవుతారన్నారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య, పీఏసీఎస్ చైర్మన్ రోండ్ల తిరుపతి రెడ్డి, నాయకులు వేణురావు, కేవీఎన్ రెడ్డి, కట్ట వెంకట్‌రెడ్డి, అనిల్ రఘు, వెంకన్న, తూటి పరశురాం, శ్రీనివాస్ ఉన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన నాయకులతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

గులాబీ గూటికి బీఎస్పీ నేతలు

గంభీరావుపేట, మే 11: మండల కేంద్రానికి చెందిన 30మంది బీఎస్పీ నాయకులు శనివారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా నాయకులకు కేటీఆర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు సమక్షంలో నర్మాల బీఎస్పీ గ్రామశాఖ అధ్యక్షుడు గూని నర్సింహులు పార్టీలో చేరారు. ఇక్కడ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, నాయకులు బర్కుటం తిరుపతి, బాలరాజు, గొల్లపల్లి తిరుపతి, శేఖర్, ఎర్రోల్ల రమేశ్, తదితరులు ఉన్నారు.

ఒంటరితనం భరించలేక..

కోనరావుపేట, మే 11: ఒంటరితనం భరించలేక ఓ వృద్ధురాలు ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడిన ఘటన బావుసాయిపేట గ్రామంలో చోటుచేసుకున్నది. ఎస్ఐ ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన వంగాల మణెవ్వ(70)కు కూతురు భూలక్ష్మి, కొడుకు వెంకటేశ్ ఉన్నారు. ఇద్దరికి పెండ్లి చేయగా, కొడుకు వేములవాడ పట్టణంలో ఉంటున్నాడు. ఈ క్రమంలో మణెవ్వ పింఛన్ నగదు, రేషన్ బియ్యంతో వండుకుని ఇంట్లో ఒంటరిగా ఉండేది. కుటుంబ సభ్యులు ఉండి తన బాగోగులు చూడక పోవడంతో తీవ్ర మనోవేదన చెందింది. దీంతో రాత్రి సమయాన ఇంట్లో చీరతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. తన తమ్ముడు వెంకటేశ్ తల్లి బాగోగులు చూడకపోవడంతోనే ఆత్మహత్యకు పాల్పడిందని భూలక్ష్మి ఠాణాలో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED TEACHERS
jobs Apply Now!
★Primary & High School, All Subjects Teachers, Male & Female Wardens, and Aayas for NEHA CONCEPT HIGH SCHOOL, Narsaiahpalli, Mdl: Sulthanabad, Dist: Peddapalli Cell: 9618335684
NTK-00000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి పమేలా సత్పతి, పక్కన కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ గౌతమి

పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

కలెక్టరేట్, మే 11: ఈ నెల 13న నిర్వహించే లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శనివారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్‌హాల్‌లో పార్లమెంట్ పరిధిలోని హుస్నాబాద్ మినహా మిగతా ఆరు నియోజకవర్గాల వారీగా పోలింగ్ అధికారుల థర్డ్ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించగా, నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్, ఐఏఎస్ అధికారి అమిత్‌కటారియా పర్యవేక్షించారు. ర్యాండమైజేషన్ ప్రక్రియ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ, నియోజకవర్గాల వారీగా పీవోలు, ఏపీవోలు, ఓపీవోలను పోలింగ్‌స్టేషన్లకు కేటాయించామన్నారు. కరీంనగర్ నియోజకవర్గానికి సంబంధించి 395 పోలింగ్ స్టేషన్లకు 1,804 మంది, చొప్పదండిలో 327పోలింగ్‌స్టేషన్లకు 1,528మంది, మానకొండూర్‌లో 316 పోలింగ్ స్టేషన్లకు 1,472మంది, హుజురాబాద్‌లో 305 పోలింగ్ స్టేషన్లకు 1,404మంది, సిరిసిల్లలో 287పోలింగ్ స్టేషన్లకు 1,376 మంది, వేములవాడలో 260పోలింగ్ స్టేషన్లకు 1,232మంది పీవోలు, ఏపీవోలు, ఓపీవోలను కేటాయించామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా సాగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అదనపు కలెక్టర్లు ప్రపుల్ దేశాయ్, పూజారి గౌతమి, సీపీవో కొమురయ్య, కలెక్టరేట్ ఏవో సుధాకర్ పాల్గొన్నారు.

ఓటింగ్ శాతాన్ని నమోదు చేయాలి

కలెక్టరేట్, మే 11: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఓటింగ్ శాతాన్ని ఎప్పటికప్పుడు పకడ్బందీగా నమోదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో సిరిసిల్ల, వేములవాడ ఏఆర్వోలు, ఎన్నికల నోడల్ ఆఫీసర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లకు ఓటింగ్ శాతం నమోదుపై వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ, టెక్నాలజీని వాడుకొని పోలింగ్ శాతాన్ని నిర్దేశించిన సమయం ప్రకారం నమోదు చేయాలన్నారు. ఇక్కడ అదనపు కలెక్టర్లు పూజారి గౌతమి, ఖీమ్యానాయక్, ఆర్డీవోలు రమేశ్, రాజేశ్వర్, జడ్పీసీఈవో ఉమారాణి, డీఆర్డీవో శేషాద్రి, నోడల్ ఆఫీసర్ రఫీ, సీపీవో శ్రీనివాసాచారి, ఏవో రాంరెడ్డి, తదితరులు ఉన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని స్వీప్ నోడల్ అధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఓటు హక్కును వినియోగంపై స్వీప్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు శనివారం సిరిసిల్లలోని ఆర్టీసీ బస్ స్టాండ్‌లో (ఐ ఓటు ఫర్ షూర్) ఓటు హక్కు నా బాధ్యతపై అవగాహన కల్పించారు. ఓటు ప్రాముఖ్యతను స్వీప్ నోడల్ అధికారి, అడిషనల్ డీఆర్డీవో గొట్టె శ్రీనివాస్, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు వివరించారు.

ఇద్దరి రిమాండ్

ఎల్లారెడ్డిపేట, మే 11: సింగారం గ్రామానికి చెందిన ముత్యాల బాలకృష్ణ కరెంట్‌షాక్‌తో మృతిచెందగా, ఇందుకు కారణమైన బొమ్మడి శంకర్, పూటకుల్ల సుధీర్‌ను శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. స్థానిక చెరువులో ఈ నెల 8న చేపలు పట్టేందుకు బాలకృష్ణను శంకర్, సుధీర్ తీసుకెళ్లారు. చేపలు పట్టే క్రమంలో ప్రమాదవశాత్తు కరెంట్‌షాక్ రావడంతో బాలకృష్ణ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు బాలకృష్ణ భార్య కావ్య ఠాణాలో ఫిర్యాదుచేయగా, ఇద్దరిని అరెస్ట్ చేశామన్నారు. జ్యుడిషియల్ రిమాండ్ విధించడంతో జైలుకు తరలించినట్లు తెలిపారు.

కొనుగోళ్లలో జాప్యం

● కేంద్రాల్లో మొలకెత్తిన ధాన్యం ● ఆందోళనలో రైతులు

మొలకొచ్చిన ధాన్యాన్ని చూపుతున్న రైతులు

కోనరావుపేట, మే 11: కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం కుప్ప లు పోసి నెల రోజులు కావస్తున్న రైతులను పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. దీంతో ధాన్యం కుప్పల పైనే మొలకవస్తున్నది. ఓ వైపు వర్షాలు పడుతున్న క్రమంలో కొనుగోలు ప్రక్రియ వేగంగా చేయాల్సిన యంత్రాంగం పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. మండల కేంద్రంలోని సెంటర్‌లో వరి ధాన్యం పోసి నెల రోజులైనా కొనకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు వర్షాలు అకాల కురియడంతో టార్పాలిన్లు లేక ధాన్యం తడిసిపోతుందని వారు ఆందోళన చెందుతున్నారు. అధికారులు వెంటనే కొనుగోలు ప్రక్రియ వేగం చేసి ధాన్యం మిల్లులకు తరలించాలని వారు కోరుతున్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి: ఎస్పీ

సిరిసిల్ల రూరల్: జిల్లెల్లలో మాట్లాడుతున్న ఎస్పీ అఖిల్‌మహాజన్

సిరిసిల్ల రూరల్, మే 11: ప్రతిఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని, శాంతియుత వాతావరణంలో ఈ నెల 13న పోలింగ్ జరిగేలా సహకారం అందించాలని ఎస్పీ అఖిల్ మహాజన్ కోరారు. తంగళ్లపల్లి మండలం జిల్లెల్లలో శనివారం ఎన్నికలపై అవగాహన కార్యక్రమం నిర్వహించగా, ఆయన హాజరై మాట్లాడారు. శనివారం సాయంత్రం 6నుంచి సోమవారం సాయంత్రం 6గంటల వరకు 144సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. సోషల్ మీడియా వేదికగా విద్వేషపూరిత, రెచ్చగొట్టే సందేశాలు పంపుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇతర ప్రాంతాల నుంచి ప్రచారానికి వచ్చిన వారు ఎవరూ కూడా జిల్లాలో ఉండవద్దన్నారు. ఇక్కడ ట్రెయినీ ఐపీఎస్ అధికారి రాహుల్‌రెడ్డి, సీఐ సదన్‌కుమార్, ఎస్ఐ సుధాకర్ ఉన్నారు.

48 గంటలు 144 సెక్షన్ అమలు

ఇల్లంతకుంట, మే 11: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శనివారం సాయంత్రం ఆరు నుంచి సోమవారం సాయంత్రం వరకు 48గంటల పాటు 144సెక్షన్ అమలులో ఉంటుందని ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నార